10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు పల్నాడు తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ వాసవి మాత




**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 6**

కందుకూరు పెద్ద బజారునంద ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నాల్గవ రోజు ఆదివారం భక్తులకు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని అన్నపూర్ణ దేవి రూపంలో కన్నుల పండుగ అలంకరించారు. అమ్మవారికి ఉదయం అభిషేకం, అష్టోత్తరం, అమ్మవారి మూలమంత్ర హోమం నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లలితా సహస్రనామ పారాయణం పఠించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం, ప్రధాన కార్యదర్శి ఇన్నమూరి నరసింహ, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## అపరిశుభ్ర వాతావరణంలో అంగన్వాడి కేంద్రం

### సంచరిస్తున్న పాములు,విష పురుగులు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 6:**

కందుకూరు మున్సిపాలిటీ, మహాదేవపురం మజార, రెవెన్యూ కాలనీ వద్ద ఉన్న అంగన్వాడి కేంద్రం సమస్యలకు నిలయంగా మారుతోంది. అంగన్వాడి కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్ళ కంపలు పెరిగి అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు, గర్భవతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మరొక పక్కా మురికి కాలువ లేనందువలన చుట్టుపక్కల ఇళ్ళు నుండి వచ్చే మురికి నీరంతా అంగన్వాడి కేంద్రం ముందు వైపున చేరుతున్నందున దోమలకు నిలయంగా మారింది. బురదలో పందులు స్వైర విహారం చేయటం సర్వసాధారణమైనది. మరొకపక్క విషపురుగులు, పాములు అంగన్వాడి కేంద్రం వైపుగా వస్తు పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నవి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన అంగన్వాడి కేంద్రం వద్ద శుభ్రం చేసి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చేయవలసినదిగా తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అద్దంకి బ్రాంచ్ కెనాల్ చివరి భూముల

# ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం

### రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్







**అద్దంకి, పెన్ పవర్ అక్టోబర్ 6**

సాగర్ ఆయకట్టు ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలోని అడవి పాలెం గ్రామ సమీపంలో ఉన్న అద్దంకి బ్రాంచి కాలువ 18/0 నీటి ప్రవాహాన్ని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. అద్దంకి నియోజకవర్గంలో 35 కి.మీ. మేర ఏ బి సి ప్రవహిస్తూ లక్షా 80 వేల ఎకరాలకు నీళ్లు అందించే అద్దంకి బ్రాంచ్ కెనాల్ 18/0 ను ఎన్నెస్పీ అధికారులతో కలిసి మంత్రి రవి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ కాలువ లోని నీరు వృధాగా పోకుండా కాలువలో పేరుకు పోయిన కంప, సిల్ట్ పూడికను తీయించాలని, అలాగే కాలువ మొత్తం లో తిరిగి షట్టర్లకు మరమ్మత్తులు చేయించాలని, షట్టర్లు లేని చోట కొత్తగా షట్టర్లు ఏర్పాటు చేయించాలని, కాలువ పరివాహక ప్రాంతంలో జింగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలని ఎన్నెస్పీ అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశింసారు . అద్దంకి బ్రాంచ్ కెనాల్ ద్వారా దిగువ నున్న పొలాలకు సైతం నీరు అందించాలని, పర్చూరుకు సైతం సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ స్పందిస్తూ పోలిరెడ్డిప్రాజెక్టుపై పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వచ్చే ఏడాది కల్లా కొలుసుపాడు రిజర్వాయర్‌ను నీళ్లతో నింపుతామని, ఆగిపోయిన భవనాసీ రిజర్వాయర్ పనులను రీఎస్టిమేట్ చేసి పునః ప్రారంభిస్తామని మంత్రి రవికుమార్ స్పష్టం చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు విరిగిపోతే గత ప్రభుత్వం మరమ్మతులు చేయించలేకపోయిందని ఆయన ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 10 గేట్లు ఏర్పాటు చేసామని, ఇంకో 2 గేట్లు కూడా త్వరలో ఏర్పాటు చేసి, త్వరలోనే గుండ్లకమ్మ రిజర్వాయర్ ద్వారా 90 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నెస్పీ అధికారులు, కూటమి నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి, చింత రామారావు, సన్నబోయిన ఏడుకొండలు తేలప్రోలు రమేష్, గాడిపర్తి వెంకట్రావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, సన్నిబోయిన గురుబ్రహ్మం, కార్యకర్తలు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దారి దోపిడీ దొంగల ముఠా అరెస్ట్

### రు. 4.13 లక్షలు విలువైన సొత్తు రికవరీ

### డీఎస్పీ, సి.ఐ., ఎస్.ఐ., సిబ్బందిని అభినందించిన ఎస్.పి





**వేటపాలెం, అక్టోబర్ 06, పెన్ పవర్**


దారి కాచి బెదిరించి, వాహనాలను, వస్తువులను దోచుకునే దోపిడీ దొంగల ము ఠాను, వేటపాలెం పోలీసులు అరెస్టు చేశారు. వేటపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో, డీఎస్పీ జగదీష్ నాయక్ వివరాలను వెల్లడిం చారు. దోపిడీ దొంగల ముఠా గా మారిన ఐదుగురు సభ్యు లలో, నలుగురిని పట్టుకున్నామని, పరారీలో ఉన్న మరొక రిని, త్వరలో పట్టుకుంటామ న్నారు. వీరి వద్దనుండి రు. 4,13,000/- (రు.4.13లక్షలు) విలువైన ఐదు ద్విచక్ర వాహ నా లు, 22 సెల్ ఫోన్లు, ఒక టాబ్ ను, రు.5,800/- నగదు చోరీ సొత్తు ను స్వాధీనం చేసు కున్నామన్నారు.

**ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ...**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, చీరాల డిఎస్పి జగదీష్ నాయ క్ ఆధ్వర్యంలో, సిఐ శేషగిరిరా వు పర్యవేక్షణలో, వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు,తమసిబ్బం దితో కలిసి, ఎంతో చాకచక్యం గా వ్యవహరించి, దోపిడీ దొంగ ల ముఠాను పట్టుకోవడంతో, డీఎస్పీ జగదీష్ నాయక్, చీరా ల రూరల్ సీఐ శేషగిరిరావు, వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్లు షేక్ బాజిత్, బి.అచ్చయ్య, జి. ప్రసాద్, కాని స్టేబుళ్లు ఎం.బలరామయ్య, పి. శ్రీనివాసరావు, జి. దయా నంద, ఆర్.శివకుమార్, వి.శివ కృష్ణ లను, జిల్లాఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## టీఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

### డిగ్రీ ప్రవేశాలకు ఆఖరి అవకాశం




**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 6**

స్థానిక టీ.ఆర్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ స్వయం ప్రతిపత్తి కళాశాలలో బి.ఏ., బి.యస్సీ., బీ.కాం.కోర్సుల్లో మిగిలిపోయిన సీట్లకు గాను ఈనెల 7,8,9 తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, డా.యం.రవి కుమార్ తెలిపారు. బీ. కాం. కంప్యూటర్ అప్లికేషన్స్, బీ. యస్సీ నందు మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బాటని, బీ.ఏ. నందు స్పెషల్ ఇంగ్లీష్, ఎకనామిక్స్ , పొలిటికల్ సైన్స్ కోర్సులలో ఖాళీలను స్పాట్ అడ్మిషన్లతో భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కళాశాలకు తాము చెల్లించే ఫీజులలో రెండు వేల రూపాయల వరకు కళాశాల వారు రాయితీ కల్పిస్తున్నామని ఆయన తెలియ జేశారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాల ఆఫీసు నందు సంప్రదించాలని కోరారు.

## దసరా సెలవులలో ఊళ్ళకు వెళుతున్నారా..? తస్మాత్ జాగ్రత్త..!

### జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్

**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు అక్టోబర్ 6**

దసరా పండుగ రోజుల్లో ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ప్రజలకు సూచించారు. ఆదివారం ఎస్పీ ప్రజలకు కొన్ని సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంను వినియోగించుకుని తాళం వేసిన ఇళ్లల్లో చోరీలకు చెక్ పెట్టండి అన్నారు. ఎల్ హెచ్ ఎంఎస్ యాప్ ద్వారా లేదా 9440796383 లేదా 9392903413 నంబర్ లకు లేదా స్థానిక పోలీసులను సంప్రదించి ఎల్ హెచ్ ఎంఎస్ సేవలు ఉచితంగా వినియోగించుకోవచ్చు అని తెలిపారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులు బంగారం దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి అని కోరారు. డబ్బు, విలువైన ఆభరణాలు ఇంట్లో ఉంచి వెళ్ళకూడదు. ఖరీదైన



వస్తువులను బ్యాంక్ లాకర్‌లో పెట్టుకోవాలి అన్ని సూచించారు. రాత్రివేళ అనుమానంగా సంచరించేవారి గురించి, తాళం వేసిన ఇండ్ల వద్ద అపరిచిత వ్యక్తులు కనబడితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలి అని కోరారు. ఇంట్లో కుటుంబసభ్యులు బయటకు వెళ్ళినప్పుడు ఇంట్లో ఉన్న మహిళలు, వృద్ధుల వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని, ఏమరుపాటుగా ఉండవద్దు అని తెలిపారు. విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి మోసపోవద్దు.


ఇరుగు పొరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం మంచిది అని అన్నారు. వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా చూసుకోవాలన్నారు. పక్కింటి వారిద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసు కోవాలి అని అన్నారు. చుట్టు పక్కల వారి సెల్‌ఫోన్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలి అని సూచించారు. బయటికెళ్లేటప్పుడు తాళలను ఒకటికి రెండు సార్లు సరిచూసుకోండి అన్నారు. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి అని కోరారు. అదేవిధంగా పండుగ సందర్భంగా పెద్ద పెద్ద కంపెనీలు మంచి మంచి ఆఫర్లు ఇచ్చినందున ఇదే అదునుగా భావించి సైబర్ నేరగాళ్లు డూప్లికేట్ ఐడి క్రియేట్ చేసి ప్రజలను మోసం చేస్తారు అవసరం లేకుండా వచ్చే మెసేజ్ లల్లో బ్లూ కలర్ లింకులను ఓపెన్ చేయవద్దు. అప్రమత్తంగా వుండాలన్నారు. సైబర్ నేరానికి గురైన వారు వెంటనే 1930 కి కాల్ చేయాలని ఎస్పీ కృష్ణ కాంత్ విజ్ఞప్తి చేశారు.


# కన్నులపండువగా దసరా వేడుకలు

### విద్యుత్ దీపకాంతులతో దేదీప్యమానంగా మెరిసిపోతోన్న వాసవికన్యకా పరమేశ్వరి ఆలయం

### కోటి 30 లక్షల నోట్ల తో అలంకరించి ధనలక్ష్మి గా దర్శనం ఇచ్చిన వాసవి

### వేలాదిగా తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు -నాలుగు రోజులుగా వేదపారాయణం కుంకుమార్చనలు





**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 6**

ఈనెల 3న ప్రారంభమైన శరన్నవరాత్రి వేడుకలు గిద్దలూరు లోని వాసవికన్యకా పరమేశ్వరి ఆలయంలో అంగరంగవైభవంగా కన్నులపండువగా జరుతున్నాయి గత నాలుగు రోజులుగా భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఆయాన్ని విద్యుత్ దీపాలతో , భారీ దేవతా మూర్తుల కటౌట్‌లతో అలంకరించారు. ఆలయ వీధి దీపకాంతులతో దేదీప్యమానంగా ,ఇంద్రధనస్సు రంగులో మెరిసిపోతోంది. దేవతా మూర్తుల కటౌట్లు ఆకట్టుకుంటున్నాయి .వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారు రోజుకొక అంకారంలో దర్శనం ఇస్తున్నారు. మొదటి రోజు రాజరాజేశ్వరి గా దర్శనం ఇచ్చిన అమ్మ 4 న ఒక్క కోటి 30 లక్షల రూపాయల క్రొత్త నోట్ల తో ఆలయాన్ని అలంకరించగా ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఆదృశ్యం కనులవిందు చేసింది.5 న ఒక మంత్రం చే 24 మంది దేవతలను తనలో నిక్షిప్తం చేసుకొన్న అద్వైత శక్తి స్వరూపిణి గాయత్రి దేవి అలంకారం లో దర్శనమిచ్చారు. 6న జగత్తు కు భిక్ష పెట్టె అన్నపూర్ణాదేవి అలంకారం లో వాసవి దర్శనం ఇచ్చారు ఆలయ ధర్మ కర్తల మండలి భక్తుల దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాల నొసంగుతున్నారు ఆదివారం కళాశాలను ఎత్తి గ్రామోత్సవం నిర్వహించారు కాకుండా వీరన్న భావి సమీపంలో ని కాళికాంభా, అంకాలమ్మ ఆలయం,శరాఫ్ బజారులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

# కుల గణన చేసి రిజర్వేషన్లు అమలు చేయాలి

### పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు సాగర్






**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 6**

దేశవ్యాప్తంగా కులగనణ చేసి తద్వారా రిజర్వేషన్లను అమలు చేయాలని, పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు సి ఎస్ సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152 ఆవిర్భావ దినం సందర్భంగా... ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. సాగర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా ప్రజల మధ్య ఆర్థికంగా,సామాజికంగా అనేక వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. ఎస్సీలు,ఎస్టీలు, బీసీలు, పేదలు ఒకవైపు ఉంటే, అగ్రకుల సంపన్న పెట్టుబడిదారులు మరొకవైపు ఉన్నారన్నారు. వీరి మధ్య ఉండే సామాజిక అంతరాలను బహిర్గతం చేయాలంటే కుల గణన తప్పక చేయాల్సి ఉందన్నారు. 2023 అక్టోబర్ లో బీహార్ రాష్ట్రంలో జరిగిన కుల గణన అనేక సామాజిక అంశాలను ఎత్తి చూపిందన్నారు. కుల గణన జరిపి దీని ప్రకారం రిజర్వేషన్ అమలు చేస్తే దేశంలో ఉండే కులాల మధ్య అంతరాల పోతాయని ఆర్ఎస్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కులగణన చేసి రిజర్వేషన్స్ పగడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాలకొండయ్య, సురేష్, సిపిఎం నాయకులు గౌస్, మోహన్, నాంచార్లు, హరిబాబు, పాలేటి కోటేశ్వరరావు, సుధీర్, జనార్దన్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడిగా దొంతి రెడ్డి ఏడుకొండల రెడ్డి



**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల అక్టోబర్ 6:**
విజయవాడ లో ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు యరమల కిషోర్ రెడ్డి డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జర్నలిస్ట్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడిగా కర్లపాలెం కి చెందిన దొంతి రెడ్డి ఏడుకొండలు రెడ్డి సాక్షి రిపోర్టర్ ను నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యరమల కిషోర్ రెడ్డి విజయవాడలో ఈ రోజు ప్రకటించారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యపై జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాల అందించాలని వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు రాయితీతోపాటు ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గుదే రాజారావు కు గౌరవ డాక్టరేట్ మరియు దళిత రత్న అవార్డు ప్రధానం





**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 6:**
సిటీ కల్చరల్ సెంటర్ 1-1-101, మనం ఫౌండేషన్ వారు నిర్వహించిన కల్చరల్ కార్యక్రమము నందు గుదే రాజారావు కు గౌరవ డాక్టరేట్ మరియు దళిత రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగినది దళిత రత్న అవార్డు ను ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎంపీ మాజీ కేంద్ర మంత్రి వర్యులు సముద్రాల వేణు గోపాల చారి చేతులమీదుగా అందుకోవటం జరిగినద ఈ సందర్భంగా గుదే రాజారావు మాట్లాడుతూ నేను చేసిన ప్రజా ఉద్యమాలు, సేవా కార్యక్రమాలు, ప్రకృతిని సంరక్షించే కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉండడం, వీటన్నిటిని గుర్తించి నాకు ఈ అవార్డులు మరియు గౌరవ డాక్టరేట్ ఇచ్చినందుకు, నాకు మరింత బాధ్యతలు పెంచిందని ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## యాదవ ఉద్యోగుల ఆధ్వర్యంలో బోనేని వెంకటేశ్వర్లకు సన్మానం




**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 6**
సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ పొందిన అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లను యాదవ్ ఉద్యోగుల అసోసియేషన్ ఘనంగా సన్మానించారు ఆదివారంనాడు గిద్దలూరు పట్టణంలోని యాదవ్ ఉద్యోగుల అసోసియేషన్ భవనంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొర్రి. పిచ్చయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఇటీవల సామాజిక సేవా రంగంలో గౌరవ డాక్టరేట్ పొందిన అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లను దుశ్శాలువ, పూలమాలతో ఘన సన్మానం చేశారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొర్రి. పిచ్చయ్యా మాట్లాడుతూ 2016లో అమ్మ ఫౌండేషన్ స్థాపించి జిల్లా వ్యాప్తంగా అనేక సామాజిక కార్యక్రమాలు చేసి మంచి సేవా సంస్థగా పేరుపొందిదని వీరి సేవలను గుర్తించి ఆసియన్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసిందన్నారు. రాష్ట్ర బీసీ నాయకులు వెంకటయ్య మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక కార్యక్రమాలు చేస్తుందన్నారు.గిద్దలూరు మండల అధ్యక్షులు రమణయ్య, ట్రెజరర్ పోలయ్య, కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య ,బాలయ్య, హరికృష్ణ, కృష్ణ, శేఖర్, పుల్లయ్య సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, పాండు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గజలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ కోట సత్యమాంబా దేవి



**బేస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 6**
దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఆదివారం గజలక్ష్మి దేవి అలంకరణలో శ్రీ కోటకు సత్యమాంబా దేవి భక్తులకు దర్శనం చేసుకున్నారు. శరన్నవరాత్రుల్లో ప్రధానంగా ఆదివారం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి భక్తులు నైవేద్యాలు, కాయ కర్పూరాలు అందజేసి అమ్మవారి అనుగ్రహం పొందారు. అన్నం శ్రీనివాసులు, వెంగళరావు మరియు రమణ స్వామి లు అమ్మవారిని డబ్బులతో గజలక్ష్మి అమ్మవారిగా అలంకరింప చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు కంభం, బేస్తవారిపేట,అర్ధవీడు, గిద్దలూరు, మార్కాపురం తదితర మండలాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ నిర్వహకులు ప్రత్యేక ఏర్పాటు చేసి అమ్మవారి తీర్థ ప్రసాదలను అందజేశారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేశారు.

**అన్నపూర్ణ దేవిగా వాసవి కన్యకా పరమేశ్వరి**
బేస్తవారిపేట లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆదివారం అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శని రావడంతో భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.




## దొనకొండలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

### కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు అక్టోబర్ 6**
దొనకొండలో తాగు నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని దొనకొండ మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించడానికి వచ్చినదర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీమతి గొట్టిపాటి లక్ష్మి . మాజీ శాసనసభ్యులు పాపారావు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ల కునవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ ఆదివారము వినతి పత్రము అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ను అభివృద్ధి చేయాలని. మండలంలో ఉపాధి లేక యువత ఇబ్బందుల ఎదుర్కొంటున్నారని యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మాదిగల అభివృద్ధి కోసం మండలంలో పారిశ్రామిక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన శ్రీమతి గొట్టిపాటి లక్ష్మి ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు . ఉప ముఖ్యమంత్రి కొన్నిదల పవన్ కళ్యాణ్. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గార్ల దృష్టికి తీసుకెళ్లి సమస్యలన్నిటిని పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి కార్యకర్తలు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 07వ తేదీన కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ... జిల్లా కలెక్టర్.



**చిత్తూరు, పెన్ పవర్ అక్టోబర్ 06 :**
అక్టోబర్ 07 తేదీన సోమవారం చిత్తూరు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహనం 1-00 గంటల వరకు కలెక్టరేట్ లోని నూతన సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. దీని తో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరు కావాలని ఆదేశించారు.

## గిద్దలూరులో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజీల ఏర్పాటు చేయాలి

### నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించాలి

### గిద్దలూరు మీదుగా వెళుతున్న వెలుగొండ కాలువ నీరుతో గిద్దలూరును సస్యశ్యామలం చేయాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ డి హనీఫ్




**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 6**
గిద్దలూరు మీదుగా వెళుతున్నా వెలుగొండ ప్రాజెక్టు కాలువ నీటిని గిద్దలూరు ప్రాంతానికి కేటాయించి సస్యశ్యామలం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ హనీఫ్ డిమాండ్ చేశారు . వెలుగొండ కాలువ కు ఈప్రాంత ప్రజలు భూముల నిచ్చి ఈ ప్రాంతం గుండాకాలువ వెళుతూ ఈప్రాంతానికి నీళ్లు ఇవ్వకపోవటం దుర్మార్గపు చర్యయని హనీఫ్ విమర్శించారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం గిద్దలూరు సిపిఎం పార్టీ సమావేశం బి పూర్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ డి హనీఫ్ మాల్టాడుతూ గిద్దలూరు నగర పంచాయతీలోని అన్ని కాలనీల్లో డ్రైనేజీ కాలువలు నిర్మాణం కోసం గిద్దలూరు మున్సిపల్ కి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు ఇక్కడి విద్యార్థుల కోసం ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజీలను నెలకొల్పాలన్నారు. గిద్దలూరు మండలంలో స్కీం వర్కర్లపై రాజకీయ వేరు దింపులు ఆపాలని ,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని , నిత్యవసర ధరలు నియంత్రించాలని ,ఇసుక సమస్యను పరిష్కరించి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు ,గిద్దలూరు వెలుగొండ ప్రాజెక్టు నుండి కడప జిల్లాకు గిద్దలూరు ప్రాంతం మీదుగా వెళుతున్నటువంటి కాలువను గిద్దలూరు ప్రాంతానికి కూడా త్రాగునీరు సాగునీరు ఇవ్వాలని హనీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు టి ఆవులయ్య, థామస్ ,రాజశేఖర్ ,మూర్తి, నరసింహ ,నాగేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి




**కాణిపాకం, పెన్ పవర్ అక్టోబర్ 06**
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామివారిని దర్శించుకున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్ కుమార్ గుప్తా, కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన టెంపుల్స్ ఇన్స్పెక్టర్ సురేష్, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నల్లగాంపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కల్యాణోత్సవంలో పాల్గొన్న బెంగుళూరు వాసులు



**బంగారుపాళ్యం, పెన్ పవర్ అక్టోబర్ 06 :**
చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారు పాళ్యం



మండలం, నలగాంపల్లె గ్రామ పంచాయతీ పి.డి.వి.కండిగ దేవరకొండ పై వెలసిన భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో ఆదివారం దశరా దేవి శరన్నవ రాత్రులు ఉత్సవాలు లో భాగం గా నలగాంపల్లెకు చెందిన బుస్సా కోదండయ్య వనమోహిని దంపతులు కుమార్తె బెంగళూరు నందు స్థిరపడిన మురళమ్మ, రవి వారు భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక అభిషేక పూజలు జరిపి శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవం జరిపించారు. చుట్టుపక్కల ప్రాంతాల వారు అధిక సంఖ్యలో రావడంతో వారికి ఆలయ అర్చకులు స్వామివారి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉభయదార్లు మురళమ్మ, రవి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు కు అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుస్సా నాగరాజ గౌడ్, గౌడ్ యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళిగౌడ్ , టిడిపి నాయకులు బుస్సా మాధవరావు గౌడ్, ప్రభాకర రావు గౌడ్, వేణు గోపాల్ రావుగౌడ్, ఆలయ కార్యనిర్వాకులు శివయ్య నాయుడు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణం రాజును కలిసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

**కాణిపాకం, పెన్ పవర్ అక్టోబర్ 06**
ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణం రాజు ని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ కలిసారు. ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దర్శనంకు విచ్చేసిన ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణం రాజు ని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కాణిపాకం అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ రఘురామ కృష్ణం రాజు తో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలక మండలి ఛైర్మన్ మణినాయుడు మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రకాశంలో బెటాలియన్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ క్యాంప్






**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 6**

గుంటూరు గ్రూప్ నకు చెందిన 34(ఎ) బెటాలియన్ ఆధ్వర్యంలో పది రోజులు పాటు జరిగే కంబైన్డ్ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-5 ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ లో ఆదివారం బెటాలియన్ అధికారులు ప్రారంభించారు. ఈ క్యాంపులో వివిధ బెటాలియన్ నుండి వచ్చిన 550 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొంటున్నారు. నెల్లూరు గుంటూరు ప్రకాశం జిల్లాల యొక్క 23(ఎ)



బి.ఎన్,24(ఎ)బి.ఎన్,34(ఎ)బి.ఎన్ బెటాలియన్, 2(ఎ) ఈఎంఈ మొదలగు బెటాలియన్ల కు సంబంధించినటువంటి విద్యార్థులు ఈ శిక్షణకు హాజరయ్యారు. ఈ క్యాంపు లో వారికి సంబంధించిన వివిధ అంశాలలో ఫిజికల్,ట్రైనింగ్, ఫైరింగ్, డ్రిల్ లీడర్ షిప్ మొదలగు అంశాల యందు ట్రైనింగు ఈ పది రోజులు జరగనుంది. ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు దసరా సెలవులు కావడంతో ఎన్.ఎన్.సి శిక్షణకు వచ్చిన విద్యార్థుల బాలుర,బాలికలకు వసతి గృహాలను ఇచ్చినామని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య తెలిపారు.

## మానుగుంట కుటుంబ అనుచరుడు
# మాలకొండయ్య మృతి



**కందుకూరు పెన్ పవర్ అక్టోబర్ 6:**


సౌమ్యులు, ప్రముఖ కాంగ్రెస్ వాది, మానుగుంట కుటుంబ అనుచరులు దివి మాలకొండయ్య అలియాస్ చక్కెర మాల కొండయ్య మృతి తీరని లోటు అని పలువురు గాంధేయ వాదులు, పలు పార్టీల సీనియర్ నాయకులు, మాలకొండయ్య గురించి తెలిసిన శ్రేయోభిలాషులు అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల ప్రజలతోటి కులమత ప్రమేయం లేకుండా కలివిడిగా కలిసిపోయే వారిని, పెద్దలు చిన్నలతో ఒకే మాదిరిగా వ్యవహరించే వారిని గుర్తు చేసుకుంటున్నారు. కందుకూరు నియోజకవర్గంలో రాజకీయంగా మానుగుంట కుటుంబానికి అత్యంత విశ్వసనీయమైన నాయకులుగా వెలుగొందారని, స్వర్గీయ మానుగుంట ఆదినారాయణ రెడ్డి కాలము నుండి రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించే వారని, అదేవిధంగా మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి తో సహచర్యం కొనసాగించారని పలువురు గుర్తు చేసుకుంటున్నారు. గతంలో చాల కాలంగా చౌక ధరల దుకాణం నిర్వహించినందువలన దివి మాల కొండయ్యను చక్కెర మాలకొండయ్యగా పేరు పొందారని ఈ ప్రాంతంలో చక్కెర మాలకొండయ్య అంటే అందరికీ గుర్తు అని చెప్పుకుంటున్నారు.

## శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి
# వైభవంగా అభిషేకం, పల్లకి సేవ

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 6:**

కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాల్గవ రోజు ఆదివారం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించి, అమ్మవారి అష్టోత్తరం కుంకుమ పూజ నిర్వహించారు. ఉభయ దాతలు దొంతి నరేంద్ర ధర్మపత్ని శివపార్వతి, జిడ్డు జయకృష్ణ ధర్మపత్ని శ్రీలత, చీదేళ్ళ కృష్ణ ధర్మపత్ని పద్మలీల, నాగినేని కోటేశ్వరరావు ధర్మపత్ని రేవతి, దారం మాల్యాద్రి ధర్మపత్ని గంగమ్మ,అనుమాలశెట్టి శ్రీకాంత్ ధర్మపత్ని సుధారాణి, అమ్మవారి సేవలో పాల్గొన్నారు. సాయంత్రం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ ముందు మంగళ వాయిద్యాలు శ్రీ సరస్వతి నిలయం నటరాజనాట్యమండలి వారిచే కోలాటం, పడమటి బలిజ పాలెం వారిచే కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణవేణి, భక్తులు పాల్గొన్నారు.






# కందుకూరు నియోజకవర్గం బ్రాహ్మణ సమాఖ్య హర్షం

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 6**

ధూప దీప నైవేద్య పథకం ద్వారా ప్రస్తుతం నిరుపేద అర్చకులకు అందిస్తున్న సాయాన్ని ప్రభుత్వం పదివేల రూపాయలుగా పెంచుతూ ఉత్తర్వులు జారీచేయటం ఆనంద దాయకమని, అర్చకుల కళ్లల్లో ఆనందం చూడటం ఒక్క చంద్రబాబునాయుడు నాయకత్వం లోని యన్.డి.ఏ.ప్రభుత్వానికే సాధ్యమని కందుకూరు నియోజకవర్గ బ్రాహ్మణ సమాఖ్య నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కందుకూరు లో సమావేశమైన బ్రాహ్మణ శ్రేణులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఉపముఖ్యమంత్రి కే. పవన్ కల్యాణ్ కి, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి,స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి,ఎన్నికల వాగ్దాన పత్రం లో ఇచ్చిన మాటను అమలు చేయటం లో సహకరిస్తున్న అధికార గణానికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ పథకం ప్రారంభం లో కేవలం రెండు వేల ఐదు వందల రూపాయలు సాయం మాత్రమే అర్చకునికి లభించేది. 2015 లో తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో ఐదు వేలరూపాయలకు పెంచారు, అర్చకుడు అర్ధ ఆకలితో బాధపడ కూడదనే సదాశయంతో నేటి ప్రభుత్వం ఏకంగా పదివేల రూపాయలకు పెంచుతూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ పథకం ద్వారా ప్రస్తుతం 5400 మంది అర్చకులు లబ్దిపొందుతున్నారనీ, ధూప దీపానికి కూడా నోచుకోని ఈదేవాలయాలు నేడు ప్రభుత్వ చొరవతో నిత్య నైవేద్యాలతో కళకళ లాడుతున్నాయని ఈ పథకం ద్వారా ప్రభుత్వానికి సుమారు 32 కోట్ల రూపాయల అదనపు భారమని తమసామాజిక వర్గం పట్ల ప్రభుత్వానికి వున్న చిత్త శుద్ధి ఈ పథకం అమలు ద్వారా వ్యక్త మౌతుందని నాయకులు అభిప్రాయ పడ్డారు. మరికొన్ని దేవాలయాలకు కూడా ఈ పథకాన్ని వర్తింప చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఈమధ్య అధ్యయనం చేపట్టిందని ఆ అధ్యయనం పూర్తి చేసి సదరు దేవాలయాలకు కూడా పథకం అమలుచేస్తే మరికొంత మంది అర్చకులు కూడా పేదరికం నుంచి బయట పడతారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం వేద విద్యను అభ్యసించిన నిరుద్యోగు లకోసం నిరుద్యోగ భృతిని ప్రకటించిందనీ కానీ వేదంగాలైన ఆగమ శాస్త్ర అధ్యయనం చేసిన వారికి ఇది వర్తించదని అధికారులు అంటున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయని అది సమంజసం కాదని ఆగమ శాస్త్ర అధ్యయనం చేసిన నిరుద్యోగులకు కూడా ఇది వర్తింప చేయాలన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ను త్వరితగతిన చైతన్య పరచి సామాజక వర్గం లోని వివిధ వృత్తుల పై ఆధారపడి జీవిస్తున్న పేదలకు కూడా చేయూత నిచ్చి వారిని కూడా ఆదుకోవాలని పెద్దలు ఆకాంక్ష వ్యక్తం చేశారు. సనాతన ధర్మ పరిరక్షణ కొరకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తిరుపతి వారాహి సభలో చేసిన వ్యాఖ్యలు సముచితమనీ భారత దేశంలో స్వధర్మాన్ని ఆరాధిస్తూ పరమత ధర్మాలను గౌరవించటం అనాదిగా వస్తున్న సత్సంప్రదాయమనీ ఈ సంప్రదాయాన్ని విచ్చున్న పరచి రాజకీయలబ్ధి పొందాలను కొనే వారిపట్ల అప్రమత్తంగా వుండాలని బ్రాహ్మణ ప్రజలకు నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో పెట్లూరి సుబ్బారావు,నందనవనం రామసుబ్బారావు, శ్రీరామగిరి శ్రీరామమూర్తి, డాక్టర్ సుబ్బారావు డా.ఇప్పగుంట మాధవరావు,కాకర్ల రాజగోపాల్,చలంచర్ల సుబ్బారావు,మంచిరాజు వెంకట మురళీ మోహన్, చలంచర్ల రమణమూర్తి,రాధాకృష్ణ మాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరిదేవి అలంకారంలో
# పోలేరమ్మ తల్లి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 6**

పట్టణంలోని శ్రీశ్రీశ్రీ దొంతులమ్మ తల్లి ఆలయం, పోలేరమ్మ తల్లి ఆలయంలో దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా ఆలయ కమిటీ నిర్వహిస్తుంది. దసరా మహోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం శాకంబరీ దేవి అలంకారంలో పోలేరమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో దేవతమూర్తులకు విశేషాలు అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. దసరా మహోత్సవాల సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ ముండ్లమూరి మాలకొండయ్య, కొప్పరపు సుబ్బారావు, ఇన్నమూరు సుబ్బారావు తదితరులు పరిరక్షించారు.

# శ్రీ ప్రతిభలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 6**

ఆదివారం కందుకూరు పట్టణం నందు శ్రీ ప్రతిభ జూనియర్ మహిళా కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఆహ్లాదకరమైన వ్యాతావరణంలో విద్యార్థినులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమునకు ముఖ్య అతిధిగా శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఈ ఓ నల్లూరి జయప్రకాష్ నారాయణ, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి హాజరయ్యారు. ముందుగా ద్వారకా రాణి మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో ఈ విద్య సంవత్సరం నుండి మొట్టమొదటి మహిళా కళాశాల



(శ్రీ) ప్రతిభ మహిళ కళాశాల ఏర్పాటు చేసినందుకు యాజమాన్యమును అభినందించారు. శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఏ పని అయినా ఇష్టంతో చేస్తే విజయం వరిస్తుందని సూచించారు. కష్టపడి చదివి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టిన గంటకు చదివిన కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎన్నో ఏళ్ల నుండి అది తక్కువ ఫీజులకే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థినులు వివిధ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యపకేతరులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ మారిన వారికి టిడిపి పార్టీలో ఆహ్వానం లేదు....

## టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్

**శ్రీకాళహస్తి – పెన్‌పవర్, అక్టోబర్ 06**

టిడిపి పార్టీని వదిలి వైసిపి పార్టీలో వెళ్లిన వారు పట్టణ అధ్యక్షులును, స్థానిక ఎమ్మెల్యేను కలిసి పార్టీలో చేరాలని అయితే స్థానికులును పక్కన పెట్టి పట్టణానికి చెందిన ఓ మహిళ విజయవాడలోని ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి లోకేష్ బాబును, రాష్ట్ర అధ్యక్షులు అచ్చయ్య నాయుడు ను కలిసి పార్టీలో చేరినట్లు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని పట్టణ అధ్యక్షులు విజయకుమార్ ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో మహిళా కార్యకర్తలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లి లాంటి పార్టీ టిడిపి పార్టీని బొజ్జల కుటుంబాన్ని విమర్శించే అరత ఆ మహిళకు లేదని ప్యాకేజీ తీసుకొని వైసీపీ పార్టీలో చేరిన మహిళ నేడు టిడిపిలో చేరుతున్నట్లు ప్రచారం చేసుకోవడం హాస్య స్పందన అని తెలిపారు. నీ అంత పాలన సాగుతుందని బొజ్జల కుటుంబాన్ని, టిడిపి పార్టీని విమర్శించి, లక్షల రూపాయలు తీసుకొని ఎన్నికల ముందు వైకాపా ప్రతిపక్ష పార్టీ నీ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తానని పక్కన ఐదు మంది లేకున్నా ఆర్భాటాలు



చూపించి పార్టీలో చేరిన ఆ మహిళ నేడు లోకేష్ బాబు, అచ్చం నాయుడు సమక్షంలో పార్టీలో చేరానని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి




పట్టణ అధ్యక్షులు విజయకుమార్, మాజీ ఆలయ బోర్డు సభ్యులు, కాసరం రమేష్, రేణుకా దేవి, సుమతి, తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బయ్య, బీసీ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు పోలూరి శ్రీనివాసులు రెడ్డి, ఆర్ముగం, మునిరాజ యాదవ్, గోపి, బాలాజీ, చంద్రకళ, మంజుల, గజలక్ష్మి, సుజాత, మల్లేశ్వరి, మాజీ కౌన్సిలర్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## లలితా త్రిపుర సుందరి అలంకరణతో వజ్రాలపురం బోయకొండ గంగమ్మ



**బంగారు పాళ్యం, పెన్ పవర్ అక్టోబర్ 06**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లలితా త్రిపుర సుందరి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఉదయదారులుగా కరిడి వారి పల్లెకు చెందిన మాజీ సర్పంచ్ టి.లక్ష్మి టి. వేణుగోపాల్ రెడ్డి వారు అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు అన్న ప్రసాదాలు కల్పించారు. చుట్టుపక్కల వారు నాల్గవ రోజు అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రాధమ్మ కృష్ణప్ప, ఆలయ కమిటీ సభ్యులు బుస్సా నాగరాజు గౌడ్, రాజేంద్ర నాయుడు, శివలింగయ్య, రామ్మూర్తి నాయుడు సుబ్బానాయుడు, వేణుగోపాల్, నాయుడు, శంకరయ్య, తులసి, మురళి, ఆలయ మేనేజర్ మొగిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు కోటి రూపాయల విలువైన వస్తుసామాగ్రి పంపిణీ చేసిన రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు రవిప్రకాష్




**కావలి, పెన్ పవర్ అక్టోబర్ 6**

గత నెల విజయవాడలో సంభవించిన ఆకస్మిత వరద బాధిత కుటుంబాలకు ఆదివారం రెడ్ క్రాస్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో వస్తుసామాగ్రి పంపిణి చేశారు. 1100 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయల విలువైన వంటపాత్రలు,దోమతెరలు, దుప్పట్లుతో కూడిన రిలీఫ్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ, బుడమేరు పొంగి వరదలు సంభవించిన కొద్ది గంటల వ్యవధిలోనే రెడ్ క్రాస్ రాష్ట్రశాఖ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వాలంటీర్ల సహాయంతో, పదుల సంఖ్యలో ప్రాణాలను కాపాడడంతో పాటు, ముంపు ప్రాంత ప్రజలకు తాజా ఆహారం సమకూర్చి, బాధితులకు స్వాంతన కలిగించిందని అన్నారు. అంతేకాక అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలు నిర్వహించిందని, తమ కావలి రెడ్ క్రాస్ నుండి కూడా ఒక బృందం ఒక లక్ష పదిహేను వేల రూపాయ విలువైన మందులు తీసుకువచ్చి సింగ్ నగర్, కండ్రిక తదితర ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని అన్నారు. త్వరలో నెల్లూరు జిల్లా నుండి మరి వెయ్యి మందికి రిలీఫ్ కిట్లు పంపిణి చేస్తామని రవిప్రకాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, విశ్రాంత అదనపు చీఫ్ సెక్రటరీ అశ్వనికుమార్ పరిడా , కోశాధికారి డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి






**దొనకొండ అక్టోబర్ 06 పెన్ పవర్**

మండల కేంద్రంలోని వబ్బాపురంలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఆ తర్వాత ఆర్.సి.యం స్కూల్లో ఏర్పాటుచేసిన మెగా కంటి వైద్య శిబిరాన్ని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ . లలిత్ సాగర్ ప్రారంభించారు . వీరితోపాటు మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు. మున్సిపల్ చైర్ పర్సన్. నారపు చిట్టి పిచ్చయ్య. దొనకొండ . కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు. నాగులపాటి శివ కోటేశ్వరరావు. పిడతల నెమలయ్య. శంకరా కంటి ఆసుపత్రి సిబ్బంది. టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## విశ్వకర్మ నైపుణ్య శిక్షణ కేంద్రంను పరిశీలించిన బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 6**

పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో కేంద్ర ప్రభుత్వం 18 రకాల చేతి వృత్తులు వారికి ప్రవేశ పెట్టిన విశ్వకర్మ పథకము క్రింద ఎన్నిక కాబడిన లబ్ధిదారులకు గిద్దలూరు పట్టణము లో రా చర్ల గేట్ సమీపము ఎదురుగా ప్రారంభము అయిన శ్రీ టెక్నాలజీ నీ పరిశీలించి సెంటర్ లో ప్రారంభం అయిన శిక్షణలు వాషర్ మాన్,బట్టలఆల్లకం,కార్పెంటర్,చర్మకార మొదలైన శిక్షణ లో ప్రావీణ్యం పొంది ఆర్థికంగా లబ్ధి పొందాలని సూచించడం జరిగింది. ఈ కార్య క్రమం లో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఏస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,గిద్దలూరు అసెంబ్లీ ఏస్ సి మోర్చ ఇంఛార్జి బండారి జయ ప్రసాద్,జిల్లా ఒ బి సి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రము,యువ నాయకులు కె కృష్ణ,సురేష్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు చిత్తూరు జిల్లా ఫుట్ బాల్ జట్టు ఎంపిక

**పలమనేరు అక్టోబరు 06,(పెన్ పవర్)**



అక్టోబరు 8వ తేదీ అనగా రేపు గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొనేందుకు చిత్తూరుజిల్లా సీనియర్ బాలుర జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా ఫుట్ బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు హేమంత్ రెడ్డి,కిషోర్ కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులు తరలివచ్చారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 18మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 8 నుండి గుంటూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి సీనియర్ బాలుర టోర్నమెంట్ లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు స్థానిక యం.వి.ఆర్. జూనియర్ కళాశాల డైరెక్టర్ కే.కిషోర్ కుమార్ దుస్తులను అందజేశారు. క్రీడాకారులకు జట్టు కోచ్ గా ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ పిజికల్ డైరెక్టర్ జీ.వి.విక్రమ్ రాజ్ వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ పవన్ కళ్యాణ్, వివిధ టీమ్ కోచ్ లు, పిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు మరియు పట్టణ ప్రముఖులు శ్రీపురం సీతారామయ్య పాల్గొన్నారు.

## పొదిలిలో బొప్పరాజుకు ఘనస్వాగతం




**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 6**

ఆంధ్రప్రదేశ్ అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు కు ఆదివారం నాడు పొదిలిలో ఘనస్వాగతం లభించింది ఆయన కర్నూలులో జరగనున్న ఒక వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతూ మార్గమధ్యంలోనే పొదిలిలో కొద్దిసేపు ఆగారు ఈ సందర్భంగా పొదిలి ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కే సుబ్బారావు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ముందుగా బొప్పరాజు వెంకటేశ్వర్లు శాలువా, పూలదండతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పలు ఉద్యోగుల సమస్యలను సుబ్బారావు బొప్పరాజు దృష్టికి తీసుకుని వెళ్లారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుబ్బారావు తో పాటు వీఆర్వో నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దర్శనం

**పెన్ పవర్ ,కంభం అక్టోబర్ 6**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఆదివారం శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు .అమ్మవారిని నిత్యం దర్శించుకుంటే అన్ని విజయాలు చేకూర్తాయని భక్తుల విశ్వాసం .దర్శించుకున్న భక్తులకు సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం .శ్రీ రాజరాజేశ్వరి దర్శనార్థం అమ్మవారి శాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు .భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. దర్శించుకున్న ప్రతి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయసమీపంలో రాత్రివేళ పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.



## మాజీ సర్పంచ్ పై హత్యాయత్నం



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 6**

మాజీ సర్పంచ్ పై హత్యాయత్నం జరిగిన సంఘటన శనివారం రాత్రి పొదిలి పట్టణంలో జరిగింది. మండలంలోని మాదాల వారి పాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓంకార్ శనివారం రాత్రి మోటార్ సైకిల్ పై పొదిలి నుండి స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలోని పట్టణ శివారులో గల పెట్రోల్ బంకు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇనుప రాడ్లతో దాడి జరిపి తీవ్రంగా గాయపరిచారు ఈ సంఘటనలో గాయపడ్డ మాజీ సర్పంచ్ ఓంకార్ను స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రధమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు తరలించారు ఈ సంఘటనపై పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు మాజీ సర్పంచ్ ఓంకార్ పై జరిగిన దాడి రాజకీయంగా, లేదా ఇతర వ్యాపార సంబంధమైనదా అనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## శ్రీ ఆనంద ఆశ్రమంలో నాలుగో రోజు శరన్నవరాత్రుల మహోత్సవములు

**దొనకొండ అక్టోబర్ 06 పెన్ పవర్**

మండల కేంద్రంలోని విరాట్ నగరంలో గల ఆనందాశ్రమంలో వేంచేసి ఉన్న శ్రీ రాజేశ్వరి దేవి అమ్మవారు శ్రీ శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ప్రత్యేక పూజలు చేశారు ఉదయం 7 గంటల నుండి పంచామృత అభిషేకాలు అమ్మవారికి 18 రకాల కూరగాయలతో అలంకరణలు చేసి అష్టోత్తర శతనామావళి సామూహిక కుంకుమ పూజలు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు. వచ్చిన భక్తులకు మనీ బాబు శర్మ తీర్థప్రసాదాలు అందించడం జరిగింది శ్రీ భైరవానంద స్వామి మాట్లాడుతూ రేపు అమ్మవారు అన్నపూర్ణేశ్వరిగా దర్శనమిస్తారని తెలియజేయడం జరిగింది.





# మాది ప్రజా కుటుంబం

## అభివృద్ధే బొజ్జల ఫ్యామిలీ లక్ష్యం

### అత్తమ్మతో కలిసి నడుస్తున్నా..

### రిషితారెడ్డితో పెన్‌పవర్ తో ప్రత్యేక ఇంటర్వ్యూ....







**శ్రీ కాళహస్తి – పెన్‌పవర్, అక్టోబరు 06**

'బొజ్జల కుటుంబంలోకి అడుగుపెట్టడం నా అదృష్టం. కోడలిగా కాకుండా కూతురిలా నన్ను చూసుకుంటున్నారు. మాది జగమంత కుటుంబం. అంటే ప్రజలు మా కుటుంబ సభ్యులు. ఇవీ తాతయ్య బొజ్జల గంగసుబ్బరామిరెడ్డి నుంచి మా మమయ్య మాజీ మంత్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, చిన్న మామయ్య బొజ్జల హరినాథ్ రెడ్డిలు మాకు నేర్పిన పాఠాలు. మా అత్తమ్మ బొజ్జల బృందమ్మ ఎప్పుడూ చెప్పే మాటలివే. ప్రజా అభివృద్ధి కోసం మా మమయ్య గోపాలకృష్ణారెడ్డి ఎంతో శ్రమించారని.. ఆయన అనారోగ్యం నేపథ్యంలో స్వయంగా మా అత్తయ్య ఆసుపత్రి, గుడి, బడి పర్యవేక్షించారని చెప్పేవారు. ప్రజా సమస్యలను మన సమస్యలుగా భావించాలని అప్పుడే మనది ప్రజా కుటుంబం అవుతుందనే వారు. ఇప్పుడు కూడా మావారు బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత కుటుంబ పెద్దల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళుతున్నారు. మా అత్తయ్య దిశానిర్దేశంతో ఆమె అడుగుజాడల్లో నడుస్తూ స్వయంగా నేను కూడా ఆసుపత్రి, బడి వంటి చోట్ల పర్యవేక్షణ చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి సమస్యలు తీరుస్తూ ముందుకెళ్లడం ఎంతో ఆనందం కలిగిస్తోందం'టూ శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి సూర్య దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన అభిప్రాయాలను పంచుకున్నారు.

**ఆమెతో ఇంటర్వ్యూ సాగిందిలా...?**

**బొజ్జల కుటుంబంలో పెద్ద కోడలిగా మీ అనుభవాలు.!**

ఈ కుటుంబంలో అడుగుపెట్టడం నా అదృష్టం. కోడలిగా కాకుండా సొంత కూతురిలా నన్ను చూసుకుంటున్నారు. కుటుంబంలో అందరం కలిసిమెలిసి ఉంటాం. ఇక్కడ కుటుంబంలోని సభ్యులు గురించే కాదు ప్రజల గురించి కూడా ఆలోచిస్తుంటారు. ఈ ప్రజా కుటుంబంలో నేను



ఒక సభ్యురాలిగా ఉండడం నిజంగా అదృష్టం కాకపోతే మరేముంటుంది.

**రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.**

బొజ్జల ఫ్యామిలీకి అభివృద్ధే లక్ష్యం. తాతాయ్య గంగ సుబ్బరామిరెడ్డి, మా మామమ్య మాజీ మంత్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, చిన్న మామయ్య స్వర్గీయ బొజ్జల హరినాథ్ రెడ్డి వీరంతా రాజకీయంగా అనుభవం ఉన్నవారు. మా అత్తమ్మ బొజ్జల బృందమ్మ రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వారు. ఆ కుటుంబంలోని పెద్దలంతా ఒకటే చెప్పేవారు. బొజ్జల కుటుంబం అంటే ఇదే కాదు ప్రజలంతా మన కుటుంబ సభ్యులేనని. మా అత్తమ్మ నన్ను ముందుండి నడిపిస్తున్నారు. కోడలిగా ఇంటి బాధ్యతలే కాదు ప్రజల సమస్యలు కూడా చూసుకోవాలని చెబుతుంటారు. అందుకోసం ఎన్నికల ముందు మా ఆయన విజయం కోసం పట్టణం నుంచి అన్ని గ్రామాల్లో పర్యటించాను. ఎక్కడ చూసినా ప్రజల నుంచి సమస్యలే నా దృష్టికి వచ్చాయి. ప్రతి రోజూ ఇంటికి వచ్చాకా ఆ విషయాలన్నీ మా అత్తమ్మతో,మా వారితో చెప్పడం జరిగేది. ప్రజల ఆశీర్వాదంతో మా ఆయన సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ రోజు ప్రజల నుంచి నా దృష్టికి వచ్చిన సమస్యలను తీర్చడం నా బాధ్యతగా మా అత్తమ్మ చెప్పారు. ఆమె దిశానిర్దేశంతో ఇప్పుడు నా దృష్టికి వస్తున్న ప్రజా సమస్యలపై స్పందిస్తున్నాను. దాని కోసం ఆసుపత్రిని, బడిని పర్యవేక్షించి మా ఆయన దృష్టికి సమస్యను తీసుకెళుతున్నాను. ప్రజా సంక్షేమం, అభివృద్ధి తప్ప మరో లక్ష్యం మా కుటుంబానికి లేదు.

**మీరు గుర్తించిన సమస్యల్లో ప్రధానమైనవి..**

శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు లేని విషయం నా దృష్టికి వచ్చింది. ఆసుపత్రిలో ఇంకా కొన్ని సమస్యలను ప్రత్యక్షంగా చూశాను. గురుకుల పాఠశాలలో విద్యార్థినులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాలన్నీ మా ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తర్వాత ఆయన కూడా స్వయంగా పర్యవేక్షించి ఆ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇంకా చాలా చాలా ఉన్నాయి.. త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి. ముందే చెప్పాను కదా అభివృద్ధే మా అజెండా.

**మహిళా సంక్షేమంలో మీ పాత్ర...**

ఇప్పుడే చెప్పాను కదా. ప్రజా సంక్షేమమే మా ఫ్యామిలీ లక్ష్యం. మహిళలను చైతన్య పరచి వారిలోని నైపుణ్యాభివృద్ధిని వెలికితీసి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడకం ప్రయత్నాలు చేస్తున్నాము. మా అత్తయ్య కూడా ఎప్పుడూ చెబుతుండే మాట ఇదే. ఒక మహిళగా మహిళలకు మనం ఎదో ఒకటి చేయాలని. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి స్వయం ఉపాధి కల్పన కల్పించే దిశగా కృషి చేస్తున్నాం. అన్ని రంగాల్లో ఉండే మహిళల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. స్వయం ఉపాధి రంగంలో మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తాం. ఈ విషయాన్ని త్వరలోనే ఒక మంచి కార్యక్రమం ద్వారా ప్రకటించి కార్యక్రమానికి శ్రీకారం చుడుతాం.

## అమర్ రాజా ఫ్యాక్టరీ నందు దిగువ మఘంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు




**తవణంపల్లి, పెన్ పవర్ అక్టోబర్ 06**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం, దిగువ మఘం గ్రామంలో గల అమర్ రాజా ఫ్యాక్టరీ నందు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు సంతోష్ కృష్ణ కాంట్రాక్టర్ తెలిపారు. అక్టోబర్ 7వ తేదీ ఉదయం 9 గంటలకు జరిగే ఈ ఉద్యోగ అవకాశాలు మహిళలు 18 సంవత్సరాల నుండి 38 సంవత్సరం వరకు, పురుషులు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు, పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లమా పాస్ / ఫెయిల్ విద్యార్థత కలిగిన వారు దీనికి అర్హులని సంతోష్ కృష్ణ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబర్ 7వ తేదీ ఉదయం 9 గంటలకు దిగువ మఘంలో జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని సంతోష్ కృష్ణ తెలియజేశారు.

## కుంభా దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు




**కాణిపాకం, పెన్ పవర్ అక్టోబర్ 06**

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి అనుబంధం దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఈరోజు నాల్గోవ రోజు కుంభా దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం

**ఐరాల, పెన్ పవర్ అక్టోబర్ 06**

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, తెల్లగొండ పల్లి చెరువు కట్టపై వెలసిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి శ్రీ కట్టమీద గంగమ్మ (వడ్లపాటి ముసలమ్మ) దేవస్థానం నందు నవరాత్రులలో భాగంగా నాలుగవరోజు ఎన్. మిట్టూరు, నారాయణ పురం గ్రామస్తులచే అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం లో భక్తులకు దర్శనం ఇచ్చింది.



## బొజ్జల ముందుచుపుతో నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది

### తెదేపా పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్.

**శ్రీ కాళహస్తి – పెన్‌పవర్, అక్టోబరు 06.**



ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ సంక్షేమాన్ని అందిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించు కుంటుందన్నారు శ్రీ కాళహస్తి పట్టణ తెదేపా అధ్యక్షుడు జి. విజయకుమార్ అదివారం పార్టీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన వందరోజుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చెప్పట్టడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని బి.సి హాస్టల్ లను సి.యస్.ఆర్ మరియు తన స్వంత నిధులతో అభివృద్ధి చెయ్యడం జరుగుతోందని అన్నారు. మూతపడిన స్కిట్ట్ కళాశాలలను జె యన్ టి యు ద్వారా పునరుద్ధరణ కోసం చర్యలు చేపట్టారని తెలిపారు. ఏరియా ఆస్పత్రి వద్ద ఉన్న చెరువును ప్రజలకు ఉపయోగించేలా అభివృద్ధి చెయ్యడం జరుగుతోందని తెలిపారు. అలాగే రాష్ట్రంలో కుటమి ప్రభుత్వం గడిచిన 100 రోజుల్లో 100కు పైగా చేసిన అభివృద్ధి మరియు సంక్షేమః కార్యక్రమాలు ప్రజల ముందు ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుందని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు రూ.3 వేలు నుండి 4 వేల రూపాయలకు పెంచిందని, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల చొప్పున లబ్దిదారులకు అందించామని వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా ఇచ్చిందన్నారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ మెగా డీఎస్సీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి మొదట సంతకం చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. బడ్జెట్ లేకుండా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం ముందుంది అని చెప్పారు. జగన్ ప్రభుత్వం దాదాపు 12 లక్షల కోట్ల అప్పు చేసి ఆంధ్రప్రదేశ్ ను అంధకారంలోకి నెట్టారని తెలిపారు. అయినప్పటికీ పరిపాలన దక్షత, అనుభవం ఉన్న నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. త్వరలో సూపర్ సిక్స్ హామీలో భాగంగా మహిళలకు సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు హామీని అమలు చేస్తారని, తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు, కుటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు.

## నిమజ్జనంలో విషాదం

### – చెరువులో పడి బాలుడు మృతి

### – శోకసంద్రంలో బంధువులు

### – కేసు నమోదు చేసిన పోలీసులు



**చిత్తూరు, పెన్ పవర్ అక్టోబర్ 06 :**

చిత్తూరు నగరంలోని కట్టమంచి చెరువులో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయడానికి వచ్చిన 14 ఏళ్ల బాలుడు మృతి చెందిన ఘటన నగరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే చిత్తూరు నగరంలోని గుర్రప్ప నాయుడు వీధికి చెందిన ఆకాష్ (14) తన నలుగురు స్నేహితులతో కలిసి కట్టమంచి చెరువులో వినాయక విగ్రహం నిమజ్జనానికి వచ్చాడు. తెలియకుండా చెరువు లోకి దిగడంతో కూరుకు పోయాడు. ఊపిరాడక ఊబిలోకి వెళ్లిపోవడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన పైన వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుని ప్రారంభించారు. కట్టమంచి చెరువు వద్ద తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు కాయగూరల వితరణ

**పలమనేరు నుండి ఇప్పటి వరకు 340 లోడ్లు పంపడం మన అదృష్టం అంటున్న ఎమ్మెల్యే**



**పలమనేరు అక్టోబరు 06,(పెన్ పవర్)**

పలమనేరు పట్టణం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిత్యాన్నదాన కార్యక్రమానికి అవసరమైన కాయగూరలను పలమనేరుకు చెందిన పలువురు దాతలు ముందుకొచ్చి మూడు ప్రత్యేక వాహనాలలో తరలించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనా లను ఆయన ప్రారంభించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ ప్రాంతం నుంచి 14ఏళ్లుగా తిరుమల తిరుపతి దేవస్థానానికి 340 లోడ్ల కాయగూరలను వితరణగా అందించడం గొప్ప విషయం అన్నారు. పలమనేరుకు తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక స్థానాన్ని నిలిపిన దాతలందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. భవిష్యత్తులోనూ మరింత మంది దాతలు ముందుకొచ్చి ఆ స్వామి వారి సేవలో పాత్రలు కావాలని, ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా ఆ దేవ దేవుని కటాక్షాలు మనపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కాయగూరలను వితరణగా అందిస్తున్న దాతలను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ.బాలాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు గిరి,సుబ్రహ్మణ్యం గౌడ్,మురళి, వెంకట రమణ తదితర కార్యకర్తలు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## శాకాంబరిదేవి అలంకారంలో

# పోలేరమ్మ తల్లి





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, అక్టోబర్ 6**

పట్టణంలోని శ్రీశ్రీశ్రీ దొంతులమ్మ తల్లి ఆలయం, పోలేరమ్మ తల్లి ఆలయంలో దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా ఆలయ కమిటీ నిర్వహిస్తుంది. దసరా మహోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం శాకంబరీ దేవి అలంకారంలో పోలేరమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో దేవతమూర్తులకు విశేషాలు అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. దసరా మహోత్సవాల సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ ముండ్లమూరి మాలకొండయ్య, కొప్పరపు సుబ్బారావు, ఇన్నమూరు సుబ్బారావు తదితరులు పరిరక్షించారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్







**అద్దంకి, పెన్ పవర్, అక్టోబర్ 6**

మండలంలోని వెల్లలచెరువు గ్రామంలో చింతా తిరుపతయ్య అనారోగ్యం బారిన పడి మెదడుకు శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి తిరుపతయ్య ను పరామర్శించి ఆరోగ్య విషయమై అడిగి తెలుసుకున్నారు . అలాగే పమిడి నాగేశ్వరరావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేవిధంగా రావి కోటేశ్వరరావు ఇటీవల మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మక్కెనవారిపాలెం గ్రామంలో. దండా సుబ్బారావు ఇటీవల మరణించగా ఆదివారం వారి నివాసానికి వెళ్లి సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. మరియు పచ్చవ హనుమంతరావు ఇటీవల కాలం చేయగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి హనుమంతరావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. మక్కెన శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి విద్యుత్ శాఖ మంత్రి గొట్టి రవికుమార్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో మండల టిడిపి నాయకులు చింతా రామారావు,తేలప్రోలు రమేష్, సమ్మె బోయిన ఏడుకొండలు,చింతా శ్రీధర్ బాబు, చేవూరి వాసిరెడ్డి,తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జీవితంలో మనం ఏ స్థాయిలో ఉన్న, మన చిన్నతనాన్ని గుర్తు చేసేది స్నేహమే**

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల...**



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 6**




మనం ఏ స్థాయిలో వున్నా మన చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ముందుకు సాగటమే స్నేహానికి చిహ్నం మని గిద్దలూరు ఎమ్మెల్యే నాటి పూర్వ విద్యార్థి ముత్తుముల ఆశోక్ రెడ్డి పేర్కొన్నారు తన తోటి పూర్వ విద్యార్థిని,విద్యార్థుల తో కలసి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకొన్నారు. గిద్దలూరు పట్టణంలోని శ్రీ విట్టా సుబ్బరత్నం కళ్యాణం మండపంలో శ్రీ వివేకానంద ఇంటర్మీడియట్ , డిగ్రీ కళాశాలకు చెందిన 1983-85-88 బ్యాచ్ ల విద్యార్థులు నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో నాటి పూర్వ విద్యార్థి గా ముఖ్య అతిథిగా పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి నాటి మిత్రులు భాజభజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదిక పై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో మనం ఏ స్థాయిలో ఉన్న, మన చిన్నతనాన్ని గుర్తు చేసేది స్నేహమేనని, అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొంటూ ప్రతి యేటా ఆత్మీయ కలయిక ద్వారా చిన్ననాటి మిత్రులందరం ఒక చోట వేదికగా కలుసుకోవటం ఎంతో ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించే మిత్రులకు అభినందనలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గోన్న అశోక్ రెడ్డి కి మిత్ర బృందం పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద జూనియర్ ,డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు ఇదే సంధర్భంగా తమకు నాడు బోధించి తమను ఇంతటి వారిని చేసిన పూర్వ గురువును, వివిధ రంగాల్లో సేవలందించిన వారిని సత్కరించారు కాకుండా వైద్య విద్య అభ్యసిస్తున్న మచ్చ సిందుకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గత 40 సంవత్సరాలుగా తపాలా సేవలందించి పదవి విరమణ చేసి ఇప్పటికి సేవలందిస్తున్న ఎస్కె షరీఫ్ ను ఘనంగా సత్కరించారు. తమ గ్రూప్ పూర్వ విద్యార్థులం భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలను నిర్వహిస్తామని తమ స్నేహబంధం ఇలానే కొనసాగుతుందని తులసిబాబు పి హనుమంత్ రెడ్డి లు తెలిపారు.

# సత్యకు అభినందనలు తెలిపిన మాజీ సర్పంచ్ : పల్లపోతు ప్రసాద్



**పొన్నలూరు పెన్ పవర్ అక్టోబర్ 6**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్య భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని పొన్నలూరు గ్రామ మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్ ఆకాంక్షించారు. విజయవాడలోని దామచర్ల సత్య నివాసంలో ఆయనను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పల్లపోతు ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో దామచర్ల సత్య అహర్నిశలు కష్టపడి రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తూ పడ్డ కష్టానికి ప్రతిఫలంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు మరి టైం బోర్డు చైర్మన్ గా సత్యను నియమించడం అభినందనీయమన్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు కచ్చితంగా లభిస్తుంది అని చెప్పడానికి, యువతకు అవకాశాలు కల్పిస్తూ ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పోస్టులు చూస్తే అర్థమవుతుందన్నారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిలో దామచర్ల సత్య కీలక పాత్ర పోషించి రాష్ట్రవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తారన్న నమ్మకం ఉందన్నారు. సత్యను కలిసిన వారిలో గద్దం మురళి, మోతుకూరి మనోజ్ కుమార్, కాటేపల్లి గణేష్, స్వయంపాకుల సాయి తదితరులు ఉన్నారు.

# నెల్లూరు వైద్యశాలలో చికిత్స పొందుతూ గుడ్లూరు జడ్పీటీసీ బాపిరెడ్డి మృతి

## నేడు గుండ్లపాలెంలో అంత్యక్రియలు

**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 06:**

నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ గుడ్లూరు మండల జడ్పీటీసీ కొర్శిపాటి బాపిరెడ్డి (48) ఆదివారం మృతి చెందారు. గత రెండురోజుల క్రితం కుటుంబ కలహాల నేపథ్యంలో కావలిలోని తన ఇంటిలో ఎవరులేని సమయంలో పురుగుల మందు తాగారు. దానిని గుర్తించిన సమీప బంధువులు ఆయనను హుటాహుటిన నెల్లూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్పించారు. రెండు రోజుల నుండి అక్కడే చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో ఆదివారం మృతి చెందారు. బాపిరెడ్డి స్థానికసంస్థల ఎన్నికల్లో వైసీపీ తరుపున పోటీచేసి గుడ్లూరు మండల జడ్పీటీసీగా ఎన్నికయ్యారు. బాపిరెడ్డిది స్వగ్రామం గుండ్లపాలెం కాగా, ప్రస్తుతం ఆయన కావలిలో నివాసం ఉంటున్నాడు. జడ్పీటీసీ మృతిపై పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నేడు స్వగ్రామం గుండ్లపాలెంలో అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు.



## నేడు ప్రజా సమస్యలపై

# ప్రజా దర్బర్...

**సింగరాయకొండ పెన్ పవర్ అక్టోబర్ 06**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కరించేందుకు అర్జీలు స్వీకరించే కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక, సంక్షేమ, వికలాంగులు, సచివాలయం, వాలంటీర్స్ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని ఆదివారం తాహసిల్దార్ రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాల్సిందిగా తెలియజేశారు.అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. సమస్యను తెలియపరిచే వారు మంత్రి కి అర్జీ రూపంలో తెలియ చేయాలని అన్నారు.

# ప్రైవేటు మద్యం దుకాణాల ఏర్పాటు టెండర్లకు ఆహ్వానం

**పలమనేరు ప్రొబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ. భాగ్యలక్ష్మి స్పష్టం**



**పలమనేరు అక్టోబరు 06, (పెన్ పవర్):**

పలమనేరు ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 4మండలాలలో 13 ప్రైవేట్ మద్యం దుకాణాల ఏర్పాటు కోసం టెండర్లను ఆహ్వానించడం జరిగిందని పలమనేరు ఎక్సైజ్ స్టేషన్ సీ.ఐ.భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 21సంవత్సరాల వయస్సు పైబడిన వారందరూ ఆసక్తి గలవారు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా కూడా ఏదేని నెట్ సెంటర్లలో దరఖాస్తులు ఆన్లైన్ చేసుకోవచ్చున్నారు. కాగా హెచ్.టి.టి.పి. ఏస్ : హెచ్.పి.ఎఫ్.ఎస్ ప్రాజెక్ట్ డాట్ కామ్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ చేసుకోవచ్చునని తెలిపారు.అయితే పై పేర్కొన్న వాటిపై సందేహాలు,సలహాల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 040 42 42 55 20 ప్రొఫెషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పలమనేరు కార్యాలయం నందు సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు.

# పేకాట జూదం పై దాడి

## నలుగురు వ్యక్తుల అరెస్టు

## 9,300 నగదు స్వాధీనం

## అర్బన్ సిఐ సురేష్



**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 6**

గిద్దలూరు మండలం దంతెరపల్లె గ్రామ శివారులో పేకాట నిర్వస్తున్న సమాచారంతో ఆదివారం నాడు గిద్దలూరు అర్బన్ సిఐ కె సురేష పోలీస్ సిబ్బంది తో దాడి నిర్వహించి పేకాట జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ 9300-ల నగదును స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా సిఐ సురేష్ మాట్లాడుతూ పేకాట, మట్కా , అసాంఘిక కార్యకలాపాల నిర్వహించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఉపాధిహామీ నిధులతో గ్రామాల దశ మారబోతోంది

## పాత రాజపేట, కొత్త రాజపేటలో అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 06 :**
పనిచేసే ప్రజాప్రభుత్వంలో ఉపాధిహామీ నిధులతో గ్రామాల దశ మారబోతోందన్నారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ముఖ్యమంత్రి చంద్రబాబు - ఉపముఖ్యమంత్రి పవన్ కేంద్రం సహకారంతో పల్లెల్లో కొత్తవెలుగులు నింపాలని కృషి చేస్తున్నారన్నారు. ఎన్నడూ లేని రీతిలో పంచాయతీలకు నిధులు, వేలకోట్ల రూపాయల ఉపాధిహామీ పనులకు ఆమోదం తెలపడమే అందుకు నిదర్శనమని ఆయన తెలిపారు. ఆదివా రం చిలకలూరిపేట మండలం పాత రాజపేట, కొత్త రాజపేటలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. ఉపాధిహామీ నిధులతో 2 గ్రామాల్లోను సీసీ రహదారులు, మురుగుకాల్వలు నిర్మించనున్న పనుల శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ఆగస్టు 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేసారి గ్రామసభల నిర్వహణ ద్వారా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చరిత్ర సృష్టించారన్నారు. ఆ వినూత్న ప్రయత్నానికి ప్రపంచరికార్డు కూడా దక్కిందన్నారు. ఆ రోజున మొత్తం రూ.4500కోట్ల విలువైన ఉపాధిపనులకు గ్రామసభల్లో తీర్మానాలు జరిగాయని, శరవేగ ంగా వాటిని ఇప్పుడు అమలు చేస్తున్నామన్నారు. పేద కూలీలు, రైతులు, గ్రామాలకు ప్రయోజ నం చేకూర్చేలా ఈ పనులు ఉండాలని ఇప్పటికే పవన్ కల్యాణ్ స్పష్టంగా చెప్పారన్నారు. ఫలితంగానే జగన్ హయాంలో రాష్ట్రంలో ఉనికే ప్రశ్నార్థకంగా మారిన ఉపాధిహామీ పథకం ఇప్పుడు కొత్త అభివృద్ధి బాటలు పరచబోతోం దన్నారు. ఉపాధి హామీ ద్వారా మొత్తం 46 రకాలు పనులు చేపట్టే అవకాశం ఉందన్నారు ఎమ్మె ల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

### ఆన్ లైన్ బుకింగ్ ద్వారా
## ఉచిత ఇసుక సరఫరా
### జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 06**
జిల్లాలో ఇసుక కొరత లేదని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జిల్లాలో రిజిస్ట్రేషన్లు చేసుకున్నవారికి రోజుకు 1000 మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇసుక నిర్వహణ కోసం అందుబాటులోకి తెచ్చిన వెబ్ సైట్ ద్వారా ప్రజలు నేరుగా లేదా సంబంధిత సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉచిత ఇసుక పొందవచ్చన్నారు. ప్రజలు ఎవరూ ముందస్తు రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలతో స్టాక్ పాయింట్ల వద్దకు వెళ్లవద్దని, ఇసుక కొరత పుకార్లు నమ్మి దళారుల వద్ద అధిక ధరలకు ఇసుక కొనవద్దని విజ్ఞప్తి చేశారు. అక్టోబరు 16 నుంచి జిల్లాలోని 6 ఇసుక రీచులలో 4,23,300 మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకాలకు సిద్ధంగా ఉండనుందన్నారు. రానున్న రోజుల్లో ఇసుక తవ్వకాలు చేపట్టి, స్టాక్ పాయింట్ల వరకూ ఇసుక తరలించేందుకు టెండర్లు నిర్వహిస్తామన్నారు. అక్టోబరు 20 నాటికి 6 రీచుల ఇసుక పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతులు వస్తే మరో 5 డీసిల్టేశన్ పాయింట్లలోని 5,29,050 మెట్రిక్ టన్నుల ఇసుక తవ్వకానికి అందుబాటులోకి వస్తుందన్నారు. ఆన్ లైన్ లేదా సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఇసుకను పూర్తి ఉచితంగా అందిస్తున్నామన్నారు. స్టాక్ పాయింట్ల నిర్వహణ ఖర్చు, ట్యాక్సులు, రవాణా ఖర్చు మాత్రం ప్రజలు చెల్లించాల్సివుంటుందన్నారు. ప్రస్తుతం అచ్చంపేట మండలం మాదిపాడు స్టాక్ పాయింట్ నుంచి సరఫరా చేస్తున్న ఇసుకపై వినియోగ దారుడు నిర్వహణ ఖర్చులు, ఇతర పన్నులు కలిపి కేవలం టన్నుకు రూ.183 లు మాత్రం చెల్లించాల్సివస్తోందన్నారు. రవాణా ఖర్చులు సైతం రాష్ట్ర వ్యాప్తంగా సైతం ఏకీకృతం చేయడం జరిగిందన్నారు. ఇసుక విషయంలో అక్రమాలు అడ్డుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. బుకింగ్ చేసుకున్న వ్యక్తి రిజిస్ట్రేషన్ సమయంలో పేర్కొన్న అంశానికే ఇసుక వినియోగిస్తున్నాడా, లేదా అనేది సంబంధిత సచివాలయ సిబ్బంది ద్వారా ధృవీకరణ చేయిస్తామన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ నుంచి 1800 425 6029 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా ఇసుక అక్రమాలపై ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్సుల ద్వారా అక్రమాలను అడ్డుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా నిల్వచేసి అధిక ధరలకు అమ్ముకునేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారి నాగయ్య, దాచేపల్లి మైన్స్ ఏడీ ప్రకాశ్ కుమార్, డీపీఆర్వో ఓం ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముండ్లపాడు శరన్నవరాత్రి ఉత్సవాల శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి ఆహ్వానం

**గిద్దలూరు పెన్ పవర్ ఆక్టోబర్ 6**
గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం లో ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవికి దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఈ ఉత్సవాలకు హాజరు కావాలని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దంపతులను ఆయన సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ని ముండ్లపాడు గ్రామ శ్రీ సీతారాంంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఆహ్వానించారు అశ్వయుజ మాసంలో జరిగే ఈ ఉత్సవాల్లో అమ్మవారి నక్షత్రం మూల నక్షత్రం రోజు సాయంకాల సమయంలో సరస్వతి దేవి అలంకరణలో కుంకుమ పూజ కార్యక్రమం ఉంటుందని, అలాగే ఈ నెల 13వ తేది ఆదివారం సాయంత్రం అమ్మవారికి ఉయ్యాల పేరంటం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు ఆశోక్ రెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమం లో ముండ్లపాడు గ్రామ ఉపసర్పంచ్ కడియం శేషగిరి రావు, బొమ్మినేని వెంకటేశ్వర్లు, మరియు ముండ్లపాడు గ్రామ శ్రీ సీతారాంజనేయస్వామీ దేవస్థానం కమిటీ ప్రెసిడెంట్ శివాపురం ధనుంజయ గుప్తా, సెక్రటరీ శివాపురం సత్యనారాయణ ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# శాసనసభా నియోజకవర్గాల్లో అసైన్డ్ మెంట్ కమిటీలను పునరుద్ధరించాలి

### రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ విజ్ఞప్తి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 06:**
2014 సంవత్సరానికి ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో భూసేకరణ, భూ పంపిణీ కార్యక్రమాల సక్రమ నిర్వహణకు ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో శాసనసభ్యుడి అధ్యక్షతన ఎస్సైన్మెంట్ కమిటీ ఉండేదని ఆ కమిటీలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుండి ఒక్కొక్కరు, స్థానిక రెవెన్యూ అధికారి సభ్యులుగా ఉండేవారని అన్నారు. ఆనాడు ఎస్సైన్మెంట్ కమిటీ పర్యవేక్షణలో భూ పంపిణీ, భూ సేకరణ కార్యక్రమాలు పారదర్శకంగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా జరిగిన విషయాన్ని రాధాకృష్ణ గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో ఎస్సైన్మెంట్ కమిటీలు ఊసే లేకుండా పోవడంతో భూసేకరణ భూ పంపిణీ విషయంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు, ఆరోపణలు వెల్లు వెత్తాయని అన్నారు. ముఖ్యంగా జగనన్న కాలనీల కోసం చేపట్టిన భూ సేకరణ, భూపంపిణీ కార్యక్రమంలో అధికార దుర్వినియోగం జరిగి పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు రావడం కొన్ని నియోజకవర్గాల్లో ఎవరైతే అక్రమాలకు పాల్పడ్డారో వారు కొన్ని ప్రాంతాల్లో తిరిగి ఇవ్వడంతో రాష్ట్ర స్థాయిలో పెద్ద దుమారం చెలరేగింది. భూసేకరణ, భూ పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ కనుక ఎలాంటి అవినీతికి ఆస్కారం లేని భూసేకరణ, భూపంపిణీ విధానం అమలు చేయడం కోసం తక్షణమే అసైన్మెంట్ కమిటీలను పునరుద్ధరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ ఐదేళ్ల పాలనలో పేదల సొంతింటి కలకు గ్రహణం

### నాడు ఎక్కడికక్కడే పడకేసిన నిర్మాణాలు
### కూటమి ప్రభుత్వంలో ఆగిన ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం
### జగనన్న కాలనీ లబ్ధిదారులకు ప్రోత్సాహం
### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 06**
వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో పేదల సొంతింటి కలను దూరం చేసిందని, కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వెంటనే పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం పచ్చజండా ఊపిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జగనన్న కాలనీల పేరుతో నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టారని, స్థల సేకరణలో కోట్ల రూపాయల అవినీతి పాల్పడ్డారని గుర్తు చేవారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోనూ కోట్ల రూపాయాల అవినీతి చోటు చేసుకుందన్నారు. ఐదేళ్ల పాటు ఆయా కాలనీలో మౌలిక సౌకర్యాలు విస్మరించారని, . ఎక్కడా పూర్తిస్థాయిలో ఇంటి నిర్మాణం జరగలేదన్నారు. ఇప్పుడు వాటిని పూర్తిచేయించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందని వెల్లడించారు. . గత నెల 29 నుంచి 'మన ఇల్లు.. మన గౌరవం' పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు.

**పేదల సొంతింటి కల సాకరం చేసే దిశగా అడుగులు**
పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగాకూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని బాలాజి పేర్కొన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన (అర్బన్) 2.0 పథకం కింద..ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.4 లక్షలు అందించనున్నారని వివరించారు. వైసీపీ హయాంలో కంటే ఇంటి నిర్మాణ సాయం రూ.2.20 లక్షలు అదనంగా అందిస్తున్నారని వెల్లడించారు. పెరిగిన నిర్మాణ వ్యయంతో ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించనుందని పేర్కొన్నారు. గతంలో మంజూరైన ఇళ్లలో నిర్ణీత శాతం పూర్తయితే కానీ కేంద్రం కొత్త ఇళ్లు మంజూరుచేసే అవకాశం లేదని. అందుకే కూటమి ప్రభుత్వం వైసీపీ హయాంలో మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తిచేయడానికి చర్యలు చేపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం గృహనిర్మాణం విషయంలో ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతోందని, ఈ దిశగా అడుగులు వేస్తోందని వెల్లడించారు. పనిచేసే ప్రభుత్వానికి, మాటల ప్రభుత్వానికి తేడా ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

# ఉచితంగా గుండె పరీక్షలు నిర్వహణ అభినందనలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ రఫాని

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 06**
స్థానిక పురుషోత్తమ పట్నం కు చెందిన కీ"శే "షేక్.దావూద్ షరీఫ్, మరియు కీ"శే"షేక్.అజిమల జ్ఞాపకార్థం మైసూర్ ఫ్రీ మెడికల్ కేర్ వారి గుండె జబ్బుల వైద్య శిబిరాన్ని పురుషోత్తమ పట్నం సెయింట్ గ్లోబల్ స్కూల్ పక్కన ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్.రఫానీ ఆదివారం నాడు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆహార కల్తీ , రుచికరంగా ఉంటాయి అని జంక్ ఫుడ్స్ లాంటివి ఎక్కువ తినడం వలన వలన వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు వంటివి వస్తున్నాయని వైద్యం ఖరీదు అయిన నేటి రోజుల్లో ఉచితంగా గుండే సంబంధిత పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు, నిన్న నేడు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ హారోన్ రషీద్ తెలియజేశారనీ ,ఈ వైద్య శిబిరం విస్తృతంగా ఏర్పాటు చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని మాజీ



మంత్రి స్థానిక శాసనసభ్యులు.పత్తిపాటి పుల్లారావు ఇచ్చిన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని డాక్టర్ కు తెలియజేశారు.

## ప్రత్తిపాటిని కలిసి వారి సమస్యలు తెలియచేసిన ఆర్ఎంపి, పి ఎం పి డాక్టర్లు






**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 06**
పట్టణంలోని, స్థానిక మాజీమంత్రి క్యాంప్ కార్యాలయం నందు మాజి మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలు తెలియచేసిన ఆర్ఎంపి, పి.ఎం.పి డాక్టర్లు, అనంతరం వారు ప్రత్తిపాటి తో మాట్లాడుతూ కరోనా సమయంలో ఫ్రంట్ వారియర్స్ గా కష్టపడిన మా సేవలకు తగిన గుర్తింపు గత ప్రభుత్వం ఇవ్వలేదని, మా సమస్యలు మీ ద్వారానే త్వరితగతిన పరిష్కారం అవుతాయనే నమ్మకంతో గత ఎన్నికల్లో మీ వెంట నడిచమని అన్నారు, మాలో ఇల్లు, స్థలం లేని వారికి ఇళ్లను కేటాయించాలని, అదేవిధంగా కమ్యూనిటీ హాల్ ను కేటాయించాలని కోరారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ కరోనా సమయంలో అయినా, మామూలు రోజుల్లో అయినా మీ సేవలు మరువలేనివని, మీ ఆర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్లకు అన్నివిధాల, అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటానని, మీ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

## మాజీమంత్రి ప్రత్తిపాటి నీ మర్యాద పూర్వకంగా కలసిన డి ఈ అబ్దుల్ రహీం..



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 06**
స్థానిక మునిసిపల్ డి ఈ గా షేక్ అబ్దుల్ రహీమ్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ను ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు మద్ధిబోయిన శివ,పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మధ్ధు మాల రవి,పట్టణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మూరుకొండ మల్లి బాబు,షేక్ అజారుద్దీన్,లీగల్ సెల్ నాయకులు వెంకటరావు, పిల్లి కోటి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కూష్మాండ దుర్గా దేవి అలంకరణలో శేష వాహనం పై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు



**త్రిపురాంతకం పెన్ పవర్ అక్టోబర్ 06**
శ్రీదేవి శరన్నవరాత్రులలో భాగంగా 4వ రోజు ప్రకాశం జిల్లా త్రిపురాంతకం లోని శ్రీశ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు శ్రీ కూష్మాండదుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉభయ దాతలచే వివిధ పూజ కార్యక్రమాల అనంతరం వేదపండితులు,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ధూపాటి పాలంక ప్రసాద్ శర్మ మరియు ఆలయ అర్చక స్వాముల వేద మంత్రములు,మంగళ వాయిద్యములతో అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉత్సవం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జై బాలా జై జై బాల అంటూ అమ్మవారి ఉత్సవాన్ని తిలకించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

# ముందు చూపుతో శ్రీ కాళహస్తి అభివృద్ధే అజెండాగా బొజ్జల ప్రణాళికలు

## అవినీతికి అనకొండైన శివయ్య సన్నిధి ప్రక్షాళన -అధికారుల నియామకంలో సమర్ధతకు పెద్దపీట

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బొజ్జల మార్క్ రాజకీయం




**శ్రీ కాళహస్తి - పెన్‌పవర్, అక్టోబరు 06**

ఆయన వాళ్ళ నాయనలాగా శాంతమూర్తి కాదు. చూడు.. చంద్రబాబు ముందే వాళ్ళకు వడ్డీతో కలిపి ఇచ్చేస్తానని చెప్పారు. ఇయ్యాల్సిన వాళ్లకు వడ్డీకి చక్ర వడ్డీ కూడా ఇవ్వాలి. వాళ్లపైన ఎన్నెన్ని తప్పుడు కేసులు పెట్టారు. మనకుమనం ప్రశాంతంగా ఉన్నామా. నిద్రలేస్తే ఆ పార్టీ వాళ్లు ఈ పార్టీ వాళ్లను, ఇంకెక్కడో ఎవరినో ఏదో చేశారని వినేవాళ్లం. వీళ్లు కూడా ఇదే పని చేస్తారా!.


**ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సమయంలో ప్రజల్లో సాగిన చర్చ.**

ఆరే మనం పప్పులో కాలువేశాం. ఆయన వాళ్ళనాయనకంటే ముందు చూపులో ఉండారు. వడ్డీలు.. చక్రవడ్డీలు ఇయ్యడాలు పక్కనపెట్టి జనాలకు మంచి చేయడానికి పనిచేస్తున్నారు. మూడున్నర నెలకే అన్నీ చెక్కబెట్టే పనులు చేస్తూనే ముందు చూపుతో పనులు చేస్తున్నారంట.

**- ప్రస్తుతం శ్రీకాళహస్తిలో సాగుతున్న చర్చ.**

శ్రీకాళహస్తి చరిత్రలో కనీవినీ ఎరుగనిరీతిలో అఖండ మెజారిటీతో తిరుగులేని విజయం సాధించిన మరుసటి రోజే శివయ్య ఆశీస్సులు కోసం కుటుంబంతో కలిసి శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఎమ్మెల్యే బొజ్జల వెంటక సుధీర్ రెడ్డి విచ్చారు. ఒక పక్క స్వామి, అమ్మవార్లను పరివార దేవతలను భక్తి పూర్వకంగా కొలుస్తూ.. దర్శించుకుంటూనే పరిస్థితులను పరిశీలిస్తూ






ఆయన పరిపాలనాదక్షతను ప్రదర్శించారు. శివయ్య దర్శనానంతరం అధికారులతో చిన్నపాటి సమావేశమే నిర్వహించినా పెద్దప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. తర్వాత గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థినులు సౌకర్యాలు కరువై పడుతున్న ఇబ్బందులను గుర్తించి సొంత నిధులతో ఆ సమస్యను తీర్చారు. చిన్నపాటి వర్షానికే పట్టణంలోని ప్రధానవీధులతోపాటు ఓటేరు కాలువ వెంబడి ఉండే కాలనీల్లో నీరు చేరడం జరిగేది. ఈ సమస్యను పసిగట్టిన ఆయన వచ్చే వర్షాకాలం నాటికి ఈ సమస్యను అధిగమించే ఆలోచనతో పూడికతీత పనులతోపాటు ఓటేరు కాలువ మరమ్మతులకు రూ.50లక్షల నిధులు తీసుకొచ్చారు. రాష్ట్ర



ఖజానాలో నిధులు అవసరమైనంత లేకపోయినా పట్టుబట్టి మరీ ఈ పనులకు మంజూరు చేయించి అభివృద్ధిలో తనపాత్రను చెప్పకనే చెప్పారు. స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా జేఎన్టీయలో విలీనం చేయడానికి ఆయన చేసిన ప్రయత్నాలు సఫలీకృతమయ్యేలా సాగుతున్నాయి. మరోపక్క చెరువుల కట్టల బలహీనతలపై అధికారులతో సమీక్షించారు. వచ్చే వర్షాకాలం నాటికి ఎక్కడా ఒక్క చెరువు కూడా గండి పడకుండా ఇప్పటి నుంచే పర్యవేక్షణ చేసేలా చర్యలు చేపట్టారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌళిక వసతుల కల్పన దిశగా పనులు చేస్తున్నారు.

**అధికారుల నియామకంలో సమర్ధతకు పెద్దపీట**

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే అధికారుల మార్పులు చేర్పులు జరిగాయి. పురపాలక శాఖ నుంచి ఆలయం వరకు, రెవెన్యూ, పోలీసు ఇతర శాఖల అధికారుల నియామకంలో సమర్ధతకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పెద్దపీట వేశారు. అనుభవం, పరిపాలనపరంగా అభివృద్ధిని అకాంక్షిస్తూ ముక్కుసూటిగా ఉండే అధికారులను నియమించడంలో మార్కు రాజకీయం చూపారు.

**అవినీతికి అనకొండ.. శివయ్య సన్నిధి ప్రక్షాళన**

రాహు-కేతు నిలయంగా పిలుస్తున్న శ్రీకాళహస్తీశ్వరాలయం అవినీతిలో అనకొండగా మారిందనే ఆరోపణలు అనేకం. గెలిచిన వెంటనే ఆలయంపై దృష్టి సారించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అధికారులు, సిబ్బంది అంతర్గత బదిలీలతో ప్రక్షాళన ప్రారంభించారు. దళారులను నియంత్రణకు చేపట్టిన చర్యలు కొంత మేరకు కార్యరూపం దాల్చాయి. ఇప్పుడు పరిపాలనలో సమర్థుడిగా, ముక్కుసూటిగా వ్యవహరించే అధికారిని ఆలయ ఈవోగా తీసుకొచ్చారు. ఆ అధికారి ఇప్పుడు అవినీతికి అలవాటుపడిన వారికి కొరకరాని కొయ్యగా తయారయ్యారు. విధుల్లో ఆరోపణలు, నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై సస్పెన్షన్ వేటు వేస్తున్నారు. లోటుపాట్లను సరిదిద్దుతూనే ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై దృష్టి సారించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ప్రస్తుత అధికారి దూకుడుతో అవినీతిపరులు గుండెల్లో గుబులు పట్టుకుంది.

**చీకటి కార్యకలాపాలపై ఉక్కుపాదం.**

గత ఐదేళ్ళలో విచ్చలవిడిగా సాగిన చీకటి కార్యకలాపాలపై ఎమ్మెల్యే ఉక్కుపాదం మోపారు. ప్రధానంగా అక్రమంగా సాగుతున్న గంజాయి, మట్కా వంటి వ్యాపారాలపై దృష్టి సారించారు. ఇప్పటికే గంజాయి నియంత్రణతోపాటు మట్కా వ్యాపారిపై చర్యలకు ఉపక్రమించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా అడుగులు ముందుకేస్తున్నారు.

రాజీవ్ నగర్ అక్రమణలపై కొరడా.

అక్రమార్కులకు స్వర్గదామంగా మారిన రాజీవ్ నగర్ కాలనీలో అక్రమణలపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కొరడా జులిపించారు. ఆక్రమించి అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించారు. అర్హులైన పేదలకు న్యాయం చేయడంతోపాటు కాలనీలో అక్రమణ అంతుచూడడానికి సర్వే చేయించారు. కాలనీలో పూర్తిస్థాయిలో అక్రమణల తొలగించే లక్ష్యంగా ఆ సర్వే నిరంతర ప్రక్రియగా మార్చారు. ఇలా మూడున్నర నెలల పాలనలో ఎన్నో సంస్కరణలతో అభివృద్ధే లక్ష్యంగా అవినీతి, అక్రమాల అంతుచూస్తూ వ్యవస్థలను ప్రక్షాళన ద్వారా గాడిన పెట్టడానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముందుకు అడుగులు వేస్తున్నారు. మాజీ మంత్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి రాజకీయ వారసునిగా చాపకింద నీరులా అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. త్వరీతగతిన వ్యవస్థలను గాడిన పెట్టి రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పనులు చేయడంతోపాటు ప్రజలు మెచ్చుకునే మంచి పాలన అందించడానికి కసరత్తు చేస్తున్నట్లు చెబుతున్నారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినా రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన అనుభవంతో తండ్రి గోపాలన్న అడుగు జాడల్లో సుధీర్ రెడ్డి మార్క్ రాజకీయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## తల్లిదండ్రులను, వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**డిఎస్పీ జగదీష్ నాయక్**



**చీరాల, అక్టోబర్ 06, పెన్ పవర్**

తల్లిదండ్రులను, వృద్ధు లను గౌరవించి, వారి అనుభ వాలతో చెప్పే అంశాలను పాటి స్తే, ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయి కి చేరుకుంటారని, డిఎస్పీ పి. జగదీష్ నాయక్ అన్నారు. ఆం ధ్ర ప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,చీరాల శాఖ ఆధ్వర్యంలో, గాదె హరి హరరావు అధ్యక్షతన, ఘనం గా నిర్వహించిన అంతర్జాతీ య వృద్ధుల దినోత్సవ వేడుక ల కార్యక్రమంలో, ముఖ్య అతి ధిగా డిఎస్పీ జగదీష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షు లు వెంపరాల నారాయణమూ ర్తి మాట్లాడుతూ, వృద్ధుల సం క్షేమ చట్టం 2007ను సమర్థ వంతంగా అమలుపరచి, వృ ద్ధులకు రక్షణ కల్పించాలని అన్నారు. వృద్ధులైనా, యువ కులకు దీటుగా, నిరంతర సా మాజిక సేవా కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్న, పో లుదాసు రామకృష్ణ, ఫణిదపు శివాంజనేయ ప్రసాద్, డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు, కోడూరి ఏకాంబరేశ్వర బాబు, పూర్ణ సత్యం, వెల్లంకి కృష్ణమూర్తి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కె.నిర్మల, బత్తుల బ్రహ్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు ఏ.నాగ వీ రభద్రాచారి, అత్తులూరి రామా రావు, కట్టా రాజ్ వినయ్ కు మార్, కొసనం నాగమాంబ, జి ల్లాఅధ్యక్షులు జీ.వీ.బ్రహ్మాం, వూటుకూరి వెంకటేశ్వర్లు, వి. ఎస్.ఆర్.శర్మ, పెద్దసంఖ్యలో సీ నియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని ఆపాలి....

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు

**దొనకొండ అక్టోబర్ 06 పెన్ పవర్**

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో సిపిఎం మండల కార్యకర్తలు మండల నాయకులు . పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష యుద్ధాన్ని ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు కోరారు. యుద్ధం ఆపాలి, ప్రపంచ శాంతిని కాపాడాలని స్థానిక బస్టాండ్ సెంటర్లో సిపిఎం కార్యకర్తలు పాలస్తీ నాకు సంఘీభావ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల నాయకులు చిరుపల్లి అంజయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ తమ దేశంపై హమాస్ సంస్థ ఉగ్రవాద చర్యలకు పాల్పడిందని, దాని నిర్వీర్యం చేసే లక్ష్యంతో యుద్ధాన్ని ప్రారంభిస్తున్నానని చెప్పిన ఇజ్రాయిల్ గత సంవత్సర కాలంగా వేలాదిమంది ప్రాణాలు తీస్తూ ప్రపంచ యుద్ధానికి ఉసిగొలుపుతున్నదని అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 7వ తేదీన యుద్ధం ప్రారంభమైందని తెలిపారు. ఈరోజు ఇజ్రాయిల్ పాలస్తీనాపై చేస్తున్న యుద్ధం క్రమంగా విస్తరించి చుట్టుపక్కల దేశాలకు చుట్టుకున్నదని సిరియా, లెబనాన్, ఇరాన్ దేశాలు యుద్ధంలోకి వచ్చాయని ఇది మరో ప్రపంచయుద్ధంగా మారే ప్రమాదం ఏర్పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాలస్తీనా ప్రాంతాలైన గాజాస్ట్రిప్, వెస్ట్ బ్యాంక్ ప్రాంతాలను ఇజ్రాయిల్ ఆక్రమించిందని, పాలస్తినాలోని ముఖ్య ప్రాంతాలన్నిటిని ఆక్రమించెందుకు చేస్తున్న కుట్రలను ఎదుర్కొనే క్రమంలోనే "హమాస్ " ఏర్పడిందని ఆయన అన్నారు. ఈ యుద్ధంలో ఇప్పటికే అధికారిక లెక్కల ప్రకారం 45 వేల మంది, అనధికారిక లెక్కల ప్రకారం 85 వేల మంది పైగా పసిపిల్లలు, మహిళలు వృద్దులు మరణించారని తెలిపారు. అంతర్జాతీయ యుద్ధ నీతికి భిన్నంగా శరణార్థ శిబిరాలపైన, ఆసుపత్రులపైన, విద్యా సంస్థల పైన అమానుషమైనటువంటి యుద్ధకాండను ఇజ్రాయిల్ సాగిస్తున్నదని ఆయన అన్నారు. ఈ యుద్ధం ఉదృతం కావాలని ప్రపంచ యుద్ధం గా మారాలని అమెరికా లాంటి దేశాలు కోరుకుంటున్నాయని అన్నారు. ప్రపంచంలో నిత్యం యుద్ధం జరుగుతుంటే తను ఉత్పత్తి చేస్తున్న ఆయుధాలు, యుద్ధ సామాగ్రి అమ్ముడుపోతాయని అమెరికా అమానుషమైన కోరికలు కోరుకుంటుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి నిర్ణయాలను కూడా లెక్కచేయకుండా సాగుతున్నటువంటి ఈ యుద్ధాన్ని భారత ప్రభుత్వం ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇజ్రాయిలకు మద్దతుగా భారత ప్రభుత్వ వ్యవహారిస్తున్న తీరును ఆయన తప్పు పట్టారు. ఒకప్పుడు అలీనా విధానానికి నాయకత్వం వహించిన భారత ప్రభుత్వం తన సాంప్రదాయానికి వ్యతిరేకంగా నేడు పాలస్తీనా పై యుద్ధానికి ఉసిగొల్పటం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా భారత ప్రభుత్వం ప్రపంచ శాంతి చర్యలకు ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు, మండల నాయకులు కర్ణ హనుమయ్య, కుందుర్తి అనిల్, కోలా కిరణ్, కే కృష్ణ, ప్రభాకర్ కోటేశ్వరరావు చంటి, కర్ణ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.







## ప్రజా సంక్షేమానికి వారి సమ స్యల పరిష్కారానికి మహేంద్ర నాథ్ చూపుతున్న చొరవ ప్రశంసనీయం

**బీజేపీ సీనియర్ ఓబీసీ సభ్యులు, వివేకానంద అసోసియేషన్ అఫ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ సెక్రటరీ డాక్టర్ నాసిక శివాజీ**



**చీరాల, అక్టోబర్ 06,పెన్ పవర్**

ప్రజా సంక్షేమానికి, చీరాల నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి, టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మద్దులూరి మహేంద్ర నాథ్ చూపుతున్న చొరవ ప్రశంసనీయమని, బీజేపీ సీనియర్ ఓబీసీ సభ్య లు, వివేకానంద అసోసియేష న్ అఫ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ సెక్రటరీ డాక్టర్ నాసిక శివాజీ అన్నారు. చీరాల మండలం, దేవాంగ పురి, శ్రీ స్వామి వివేకానంద అసోసియేషన్ అఫ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య తనయుడు, తెలుగుదేశం పార్టీ చీరాల ని యోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మద్దులూరి మహేంద్ర నాథ్ ని, ట్రస్ట్ ప్రతినిధులు మ ర్యాద పూర్వకంగా కలిశారు. వారి ప్రజా సంక్షేమ సేవలకు, అభినందనలు తెలియ జేసి, ఆయన చిత్రపటాన్ని బహుక రించారు. ఈ సందర్బంగా వివే కానంద ఫ్రెండ్స్ ట్రస్ట్ ప్రతినిధు లు మాట్లాడుతూ, చీరాల ని యోజకవర్గం పరిధిలోని ప్రజ లు, తమ సమస్యలను తెలి య జేసిన వెంటనే, ఆయా సమస్యలను తక్షణమే పరిష్క రించేలా, యుద్ధప్రాతిపదికన తగిన చర్యలు చేపట్టడం అభి నందనీయం అని, మహేంద్ర నాథ్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ ఓబీసీ సభ్యులు, సంస్థ సెక్రటరీ డాక్టర్ నాసిక శివాజీ, కోశాధి కారి పింజల శైలజ, సభ్యులు షేక్ కరీమూన్ తదితరులు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్యం కుటుంబానికి అన్యాయం జరిగితే చూస్తూ

# ఊరుకోము నియోజకవర్గ దివ్యాంగుల కమిటీ

**పలమనేరు అక్టోబరు 06,(పెన్ పవర్):**

పలమనేరు మండల కేంద్రంలో ఐదు మండలాల దివ్యాంగులు ఆదివారం సమావేశమయ్యారు. దివ్యాంగుల కమిటీ సభ్యులు రమేష్ పుష్ప మాట్లాడుతూ, గంగవరం మండలం మామడుగు రెవిన్యూ చెన్నారెడ్డి పల్లి గ్రామంలో సాటి దివ్యాంగుడు సుబ్రహ్మణ్యం కుటుంబానికి భూమి విషయంలో గంగవరం మండల రెవెన్యూ అధికారులు తీవ్రమైన నిర్లక్ష్య ధోరణికి పాల్పడి అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయలేని పక్షంలో రాష్ట్ర జిల్లా స్థాయిలో దివ్యాంగుల అందరూ కలిసి న్యాయం జరిగే వరకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

